కథ

# వర్షం మొదలైనప్పుడు

— గోపరాజు నారాయణరావు



“ఇప్పుడేం పోల్చలేరమ్మా! ఈదారి...ఆ ఇల్లు..” మళ్ళీ అన్నాడు సింహాద్రి. ఆ మాటతో చిన్న నవ్వు. ‘నీ అమాయకత్వం కాకపోతే, వాటి జోలికి ఇప్పుడెందుకు?’ అన్నట్టున్నదా నవ్వు.

ఈ క్షణంలో కూడా నా సెంటిమెంటు గాయపడవలసివచ్చినందుకు బాధ కలిగింది. ‘ఊఁ!’పరిసరాలను చూస్తూ యాంత్రికంగా అన్నాను.

అక్కయ్యపాలెం రోడ్డు దిగి, గుడిసెల మధ్యగా పోతున్న సిమెంటు రోడ్డు ఎక్కుతున్నాం–

ముందు ఆయన, చెల్లెలి భర్త రామం నడుస్తున్నారు.

సిటీ అభివృద్ధి, దానితో పోటీ పడుతున్న కాలుష్యం గురించి విశాఖలోనే సంవత్సరం నుంచి వుంటున్న రామం చెబుతున్నారు. మా పిల్లలిద్దరూ వాళ్ళ చేతులు పట్టుకుని నడుస్తున్నారు.

కొండగాలికి నెమ్మదిగా, స్థిమితంగా కదిలే తుమ్మ డొంకలతో నిండివుండేది ఇదంతా.

ఇప్పుడో.. అన్నీ గుడిసెలు. కనుచూపుమేర అంతే. ఇంచుమించు ముప్పయ్యేళ్ళనాటి దృశ్యం.....

నాన్న ఇక్కడే లైబ్రేరియన్. ఆయనకి ముగ్గురం ఆడపిల్లలమే. అప్పటికి అక్క వయసు తొమ్మిదో, పదో. నాకు ఆరేళ్ళు. చెల్లి నెలపిల్ల. ఆ గతాన్ని పలకరించాలని వుంది. సాక్షాత్తు ఆ గతానికి ప్రత్యక్ష సాక్షి – సింహాద్రి– ఇక్కడ నడుస్తూ వుంటే జ్ఞాపకాలు ఉప్పొంగి పరుగెడుతున్నాయి. సింహాద్రి నాన్నగారిక్కడ వుండగానే ప్యూన్‌గా చేరాడు. ఆఫీసు పని, ఇంటిపని కూడా చేసేవాడు. నాన్న రిటైరయ్యారు. సింహాద్రి కూడా అందుకు సిద్ధంగా వున్నాడు.

“ఇంకా ఏమాత్రం నడవాలి? గొడవ పెడుతున్న చిన్నవాడిని ఎత్తుకుంటూ అడిగారాయన.

“ఈ రోడ్డు దాటితే వచ్చేసినట్టే!” దారి చెబుతూ వాళ్ళ మధ్యకు వెళ్ళిపోయాడు సింహాద్రి.

వచ్చామన్నమాట!

ఎన్నాళ్ళకి?! అప్పటి నుంచి ఆ ఇంటిని ఒక్కసారి చూడాలని ఎంత గాఢంగా వాంఛించానో ఎవరికీ అర్థం కాదు.

ఎప్పుడో అద్దెకు వున్న ఇల్లు చూడాలన్న కోరి కేమిటి? మతి లేకపోతే అంటారేమోనని తనకి

ఎవ్వరూ వెరుకే. అలాగే పాతికేళ్ళు గడిచిపోయాయి. అంటారేమోననేమిటి? అమాటే అన్నారు.

విశాఖ పేరు వెబితేనే నాన్న విట్టూర్చేవారు. పెళ్ళయ్యాక ఆయనతో చెప్పడం, అనుకున్నట్టే ఆయన నవ్వడం జరిగిపోయాయి. ఆ కోరిక – వెరవేరే క్షణం కోసం అలాగే వుండిపోయింది – చీకటి రాత్రిలో వల్లమబ్బులా.

అనుకోకుండా చెల్లి వాళ్ళకి విశాఖపట్నం ట్రాన్స్ ఫర్ అయింది. కాకినాడలోనే వుంటున్న మమ్మల్ని వాళ్ళు ఆహ్వానించారు. ఆయన కూడా సరే వన్నారు. ఉత్తర ప్రత్యుత్తరాలతో రామం గారు ముందే సింహాద్రిని కలిసి సంగతి చెప్పడంతో ఇన్నాళ్ళకి ఆ కోరిక నెరవేరబోతోంది.

ఆ ఇల్లు మళ్ళీ చూసే క్షణం సమీపిస్తుందంటే చిన్న పిల్లలా గెంతుతానేమోనన్నంత భయంగా వుంది. గబగబా వాళ్ళ మధ్యకు నడిచాను.

"అదే బాబూ!"

సిమెంటు రోడ్డు వదిలి, రోడ్డు ఎక్కుతుండగా; కాస్త దూరంలో వున్న ఒక డాబాను చేత్తో చూపిస్తూ అన్నాడు సింహాద్రి.

మావారు నాకేసి చూశారు – రేణుకా చూడు, చూడమన్నట్టు.

చెట్ల నీడను మరీ పెద్దది, చిన్నదీ కాని పాత బిల్డింగ్.

ఇంటి రూపు చాలావరకు మారిపోయింది. ప్రహరీ మళ్ళీ కట్టినట్టుంది. డాబా చుట్టూ – పైన, పేరాపెట్ వాల్ కూడా మారింది. అక్కడే 'కనకమహాలక్ష్మి కంప్యూటర్ కోచింగ్ సెంటర్' అని బోర్డు వేలాడుతోంది.

గేటు తీశాడు సింహాద్రి. పెరట్లో ఎవరూ లేరు. రెండు మోపెడ్లు మాత్రం వున్నాయి.

లోపలికి అడుగుపెడుతూనే, కుడివైపు చూసి అడిగాను.

"ఇక్కడ వేపచెట్టు...?

'ఎప్పుడో కొట్టేసారమ్మా! గుర్తుందా పాపగారూ! పాత ప్రహరీకి ఒక్కటే గేటు. ఇప్పుడు రెండు పెట్టించారు. తర్వాత ఈ ఇంటి వాళ్ళు కారు కొన్నారెండి. దాని గేటు కోసమే వేపచెట్టు కొట్టించేశారు. తర్వాత వాస్తు కోసం వరండాని గది చేశారు.

ఇంతలో మాతి దగ్గరికొచ్చాం. సింహాద్రి చెప్తకుంటూపోతున్నాడు.

"బావిక్కూడా అప్పుడు చపటా లేదు. తర్వాతే కట్టుకున్నారు. ఇంత పెరడు ఇప్పుడు దొరకదు. వేప చెట్టు తీసేశారు. కొబ్బరి చెట్లు కూడా అన్నీ లేవు. వేప చెట్టున్నప్పుడు – మీకు గుర్తుందా పాపగారూ! పెరడంతా ఆకే'

అవును. అమ్మే పెరడంతా తుడిచి ముగ్గులేసేది. ఆ పనిని ఎవరికీ అప్పగించేది కాదు.

అమ్మ పోగుచేసిన ఎండుటాకుల కుప్పల మీద నడుస్తున్నప్పుడు అరికాళ్ళ కింద అది చేసే శబ్దం, వెనక "రేణూ! అలా తొక్కకే! ఏమైనా గుచ్చుకుంటాయి" అంటూ అమ్మ అరుపులు – ఆశ్చర్యం – నన్ను ఇప్పటికీ వెంటాడుతూనే వున్నాయి.

మెయిన్ బిల్డింగ్‌లో లైబ్రరీ వుండేది. వెనుక రెండు బంగళా పెంకు షెడ్లు. ఒకదాంట్లో మేము, రెండో దాంట్లో సింహాద్రి కుటుంబం.

"రండమ్మా!" నా అంతరంగం గ్రహించినట్టే ఆ షెడ్ల వైపు నడుస్తూ అన్నాడు సింహాద్రి.

ఆయనకేసి చూస్తే 'నువ్వెళ్ళు' అన్నట్టు తలూపారు. పిల్లలు రామంతో ఏదో చెబుతున్నారు.

షెడ్లు కూడా మారిపోయాయి. పెంకు స్థానంలో సిమెంటు రేకులొచ్చాయి. తలుపులకి తాళాలు. ఎవరు వుంటున్నారో?

"నాన్నగారి తర్వాతొచ్చిన లైబ్రేరియన్‌గారు కూడా వన్నే వుండమన్నారు. ఏడేళ్ళున్నాం. తర్వాత ఖాళీ చేయమని నోటీసు ఇస్తే ఇదిగో ఇప్పుడున్న ఆ బిల్డింగులోకి లైబ్రరీని మార్చాం. అదీ సొంతం కాదు. చరిత్రంతా చెప్తకుపోతున్నాడు సింహాద్రి.

"మెయిన్ బిల్డింగ్ లోపల చూడొచ్చా?"

"అందులోకా..?" అడిగేసి వస్తానమ్మా!" కాస్త తటపటాయిస్తూ వెళ్ళాడు సింహాద్రి.

షెడ్లకి రెండు మూడు గజాల దూరంలోనే మేడ మెట్లున్నాయి. రెండు ఎక్కాను. ఇవేం మారలేదు. పైకి చూస్తే అన్నిటిమీదా ఎండిన పాకుడు మచ్చలు.

మెట్టుకో జ్ఞాపకం.

** ** ** ** **

ఆ టెలిగ్రాం రావడానికి రెండు మూడు రోజులు ముందే కాబోలు–

నాన్న లైబ్రరీలో వున్నారు. ఎప్పుడూ అక్కడే.

స్నానం చేసి చెల్లాయి నిద్దరోయింది. అక్కకి, నాకు గిన్నెలలో ఏదో వేసి గుమ్మంలో కూర్చోబెట్టింది అమ్మ. మేడ మెట్లు రెండు ఎక్కి, నీరెండలో తన జుత్తు ఆరబెట్టుకుంటూ చిక్కు తీసుకుంటోంది తను.

ఎండపొడ తక్కున వాడిపోయింది. జలజల మొదలయ్యాయి చినుకులు. దువ్వేనని వదిలేసిన జుత్తులో అలాగే వుంచి, ఆదరాబాదరా మెట్లెక్కి ఆరేసి బట్టలు లుంగ చుట్టుకుని దిగింది అమ్మ. ఎంత పెద్ద జుత్తు! అప్పుడే ఆరిన ఆ జుత్తులో మెరుస్తూ వానబిందువులు.

ఆ దృశ్యం ఎన్ని రోజులు, ఎన్నేళ్ళు వెంటాడిందో! వర్షంలో ఏ ప్రౌఢ బట్టలు తీస్తున్నా ఆ దృశ్యమే చటుక్కున మెదిలేది.

అబ్బ! లెక్కల హోంవర్క్ పుస్తకంలో ఆ చివరి పేజీ ఎక్కడ పారేశానో? మిల్క్‌వైట్‌లో వున్న ఆ పేపర్ పోయినా, అప్పుడు నాన్నగారు కొనిచ్చిన రంగు పెన్సిళ్ళతో రాసుకున్న ఆ కాపీని వాక్యాలు నాకు మరుపునకు రావడంలేదు.

మబ్బు చినికితే–
మట్టికి జీవమొస్తుంది.
మనసు కదిలితే–
జ్ఞానానికి ప్రాణమొస్తుంది.
అదిగో!వర్షం మొదలయింది.
చినుకు వెంట చినుకు
ఎవ్వరు వెలుస్తాయో....?!
ఈ చినుకులు కాదు–
నా గుండె మీద కురిసే
వడగళ్ళ లాంటి ఆ జ్ఞాపకాలు.

ఇంకో వాక్యం రాయబోయి కొట్టేసిన గుర్తు.

గిన్నెలోని నములుతూ కళ్ళార్పకుండా అమ్మకేసి చూస్తుంటే, సగం ఆరిన బట్టలని గదిలో దండెం మీద ఆరేస్తూ అంది అమ్మ–" ఏమిటే రేణూ! ఏం చూస్తున్నావ్?" చిన్నగా నవ్వుతూ మళ్ళీ అడిగింది.

## పాదం దెబ్బతిన్న ప్రియాగిల్

ఈమధ్యే ఓ షూటింగ్‌లో అనుకోకుండా పాదానికి దెబ్బ తగలడంతో రెండు వారాల పాటు మంచం దిగవద్దని డాక్టర్ల సలహా. దాంతో బోనీకపూర్ తమ్ముడూ సంజయ్ కపూర్, సుష్మితాసేన్‌లతో స్విట్జర్లాండ్‌లో తీస్తున్న సినిమాలో నటించే అవకాశం కొండెక్కింది. అప్పటికీ ఓ రెండువారాలు ఆగమంటే బోనీకపూర్ ససేమిరా అన్నాడట. పాపం ప్రియాగిల్.



"ఒక్క రవ్వ కళ్ళు చిన్నవి గాని, ఒక్కోసారి నిన్ను చూస్తుంటే మీ అమ్మని చూసినట్టే వుంటుంది. ఆ జుత్తు అయితే అచ్చంగా మీ అమ్మదే" అంటూ వుంటారు అంతా నన్ను.

అమ్మ కదలికలు, రూపం, స్వరం, నడక నాకు అస్పష్టంగానే ఊహకొస్తాయి.

'వీళ్ళమ్మది ఎంత కళయిన ముఖం' అని చుట్టా లంటున్నప్పుడు అమ్మ ముఖం గుర్తుకు తెచ్చుకోవ డానికి ప్రయత్నిస్తే జ్ఞాపకాల పొరలలో గుంజాటన. అప్పడప్పుడు అమ్మలో సాకిన వాళ్ళ రూపాలు- స్పష్ట మైన రూపాలు, కని వెళ్ళిపోయిన అమ్మ రూపం - అస్పష్టంగా.

తిరనాళ్ళలో తప్పిపోయిన పసి ప్రాణం తల్లికోసం ఆక్రోశిస్తున్నట్టు అమ్మ రూపం కోసం ఘర్షణ. ఇందుకు రాజీగా అన్నట్టు ఒక రూపం కళ్ళ ముందుకొచ్చేది. అదే- సావిట్లో దండతో వేలా దుతున్న అమ్మ ఫోటోలో ముఖం.

చచ్చిపోతాడనుకున్న తాతయ్య లేచి నాన్నని ఓదార్చాడు.

పుస్తకాల ర్యాక్‌ల మధ్య బందీ అయిన నిశ్శబ్దం, ఇంటి కప్పను తాకుతూ వుండే ర్యాక్‌లు, వాటిలో చిన్నవి, పెద్దవి, రంగు రంగులలో రగరకాల పుస్త కాలు. చెప్పలు లేకుండా ర్యాకుల మధ్య నడుస్తూ వుంటే- ఎవరిదో గుండె ఆ అడుగులకు అనుగుణంగా లయిస్తున్నట్టు వుంటుంది. అంత కరుడుగట్టిన నిశ్శబ్దం.

ఆ రోజు ఇంట్లో అమ్మ లేకపోతే, మసక చీకటిలో లైబ్రరీలో నాన్న టేబుల్ దగ్గరికి బయ లుదేరాను. రెండు, మూడు ర్యాక్‌ల ఇవతలి నుంచే వినిపించింది కీచులాట. అంత నిశ్శబ్దంలో అమ్మ వెక్కుతున్న చిరుశబ్దం. నాన్న పళ్ళు కొరికిన చప్పుడు. ఆగని అమ్మ మౌన రోదన. ఎలా వచ్చానో, అలాగే అడుగులు వేసుకుంటూ వెనక్కి....

"చెల్లాయ్ ఏడుస్తోందమ్మా!"

'అక్క కొడుతోందే!'

'ఆకలేస్తోంది అన్నం పెట్టు'

అలాంటిదే - ఏ మాటయినా బొందు పుస్తకంలో పురుగులా గొంతులోనే తన్నుకుని మణిగిపోయేది.

అమ్మ పోయాక నాన్నలో ఎంత మార్పో! సొంత ఊరికి దగ్గరగా ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. మేం బామ్మ దగ్గరికి చేరాం.

చెల్లి బాగా చిన్నది. అక్క అర్థం చేసుకునేది. నేనే తట్టుకోలేకపోయాను. అమ్మ మీద బెంగతో జబ్బు. ఒంటరితనమంటే గుండెలు అవిసిపోయేవి. రాత్రంటే అదో నరకం.

నిద్రలో దబ్బున మెలకువ వచ్చేది. మంచం మీద నుంచి ఎవరో చటుక్కున లేచి వెళ్ళిపోతున్న భావం. రెండు, మూడు నిమిషాల తర్వాత, పెద్ద ప్రయత్నంతో నా గొంతు లోంచి కెవ్వున కేక.... ఒకటే ఏడుపు. వీధి అరుగు మీదో, పెరట్లోనో పడుకుంటే ఎండుటాకుల మీద అడుగులు పడిన శబ్దం....భోరున ఏడుపు. అప్పడప్పుడు అర్ధరాత్రి హటాత్తుగా మెలకువ వచ్చేది. అప్పడే ఎవరో ఒళ్ళు నిమిరి వెళ్ళినట్టు - ఆ స్పర్శ తాలూకు స్పృహ. గడగడ వణికిపోతూ బావురుమనేదాన్ని.

'ఎవరూ లేరే పిచ్చి తల్లీ!' అంటూ పొదివి పట్టుకునేది బామ్మ.

మళ్ళీ ఎప్పటికో నిద్ర.

నాన్న మళ్ళీ పెళ్ళి చేసుకున్నారు. కథ మామూలే. ఆమె సవతి తల్లిగానే వుండిపోయింది. మేం బామ్మ దగ్గరే వుండిపోయాం. అందరికీ పెళ్ళిళ్ళయ్యాయి. పిల్లలు పుట్టారు. నాకు ఇద్దరూ మొగ పిల్లలే. కూతురు పుడితే అమ్మ పేరు పెట్టుకోవాలన్న కోరిక అలాగే వుండిపోయింది.

అమ్మ పోయినా, నాన్న మాత్రం ఏ లోటూ చేయలేదు. పురుడు, పుణ్యాలు బాగానే జరిగాయి. కాని ప్రతి సందర్భంలోనూ ఒక మాట కళ్ళలో నీళ్ళు నింపేది -

'పాపం తల్లి లేని పిల్లలు'.

"అమ్మా! అరుస్తూ వచ్చాడు పెద్దాడు. లోపల కంప్యూటర్లున్నాయట రా చూద్దాం.. లే! చేయి లాగుతుంటే లేచి వెళ్ళాను.

అప్పటికే ఆయన, రాముం లోపలికి వెళ్ళారు. సింహాద్రి నాకోసం చూస్తున్నాడు.

చల్లగా వుంది లోపల.

ఎయిర్ కూలర్లు నెమ్మదిగా శబ్దిస్తున్నాయి.

ఇద్దరమ్మాలు చాలా తీవిగా కంప్యూటర్ స్క్రీన్ కేసి చూస్తున్నారు.

అంతా మారిపోయింది లోపల.

కొత్తరకం తలుపులు, కిటికీలు, షెల్పులు, బీరు వాలు, టేబుల్స్. వాటి మధ్య అదే నిశ్శబ్దం- కొత్త రూపంలో.

నాలుగయిదు నిమిషాలు గడిపి, బయటకు రావడానికి డోర్ దగ్గరకొచ్చాను.

ఎర్రటి ఎయిర్ టైట్ డోర్‌ను తాకి చూశాను అపురూపంగా. చల్లగా తగిలింది చేతికి.

"వెళదామా!" అడిగారాయన.

మౌనంగా బయటికొచ్చాను.

వేడిగా అనిపించింది. మనసు తేలికగా అనిపిం చింది.

మధ్యాహ్నం నుంచి మౌనంగానే గడిపిన నాకు ఈ మాటలు ఆయనతో చెప్పాలనిపించింది. పక్కనే కూర్చున్న ఆయన భుజం మీద తల ఆన్చాను. కళ్ళలోకి చూశారాయన.

"సార్! ఏమీ అనుకోవద్దు. అమ్మ లేని జీవితం, అందులోనూ అమ్మ ప్రేమను అందుకోలేని బాల్యం పగవాళ్ళక్కూడా వద్దు. మా బతుకంతా అలాగే అయింది. కనీసం అమ్మ మసలిన ఆ చోటున యినా ఒక్కసారి చూడాలనుకున్నాను. అక్కడి గాలి అమ్మ పీల్చింది. నీరు తాకింది. ఆ గోడలు, తలుపులు, నేల... అన్నీ అమ్మ స్పర్శను అనుభవిం చాయి. అక్కడ... అక్కడ గడిచిన నా బాల్యానికి అమ్మ స్పర్శ తగిలిందండీ! అందుకే వాటి మధ్య రెండు క్షణాలుగా గడపాలని పాతికేళ్ళ నుంచి తపన. హిమాలయాలని చూడాలనుకొంటాం. చూడలేకపోయినా ఏమీ కాదు. ప్రాణం పోదు. కానీ, అదో తపన" అన్నాను.

ఆయన ముఖంలో నవ్వు

పాలు తాగిన చిన్నారి చిందించే నవ్వు వంటి నవ్వు.

ఉరుకులతో వచ్చి తీరాన్ని తాకిన ఓ అల మౌనంగా జరిగిపోతోంది.



## కృష్ణారెడ్డి పట్టుదల

ఉగాది సినిమా తనని నటునిగా పరిచయం చేసిందిగానీ, అనుకున్నంతగా విజయం సాధించి పెట్టలేకపోయిందనీ, దాంతో తనలో ఇంకా కసి పెరిగిందనీ, హీరోగా సక్సెస్ అయి చూపించా లనే తపనతోనే అభిషేకం సినిమా చేస్తున్నాననీ ఎస్.వి. కృష్ణారెడ్డి అంటున్నాడు. సింగపూర్ వెళ్లి షూటింగ్ చేసికొంటున్న ఈ సినిమాలో రచన, నూతననటి మయూరి తమ అందాలతో ప్రేక్షకులకి కనువిందు చేయబోతున్నారట.